


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 30 అక్టోబర్ 2025 6 పేజీలు



సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి




# చట్టబద్ధత లేని గ్రామ అభివృద్ధి కమిటీలు

## - వారి నిర్ణయాలకు కళ్లెం వేసేది ఎవరు

2లో

సూర్య వేల్పూర్

చట్టం ఎవ్వరికీ చుట్టం కాదు చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అనేది మాటలకే పరిమితమై ఉన్నదన్న విషయం పల్లెటూరులో ఉన్న గ్రామాభివృద్ధి కమిటీలను చూస్తే ఏర్పడుతుంది. వారి నిర్ణయాలు వెనుక సామాన్యుడి జీవితాలు అబాసు పాలవుతున్నప్పటికీ చట్టబద్ధతలేని ఆంక్షలు విధించి కుటుంబాలను సర్వనాశనం చేస్తూ ఇప్పటికీ పేత్తందారి వ్యవస్థను నడిపించడం సిగ్గుచేటని చెప్పవచ్చు .గ్రామ అభివృద్ధి కమిటీలు అంటే గ్రామాన్ని అందరూ కలిసి ఊర్లో ఉన్న దేవాలయాలు వాగులు వంకలు మంచి చెడు పండగలకు అందరూ కలిసి సమూహంగా ఏర్పడి గ్రామంలో కార్యక్రమాలను చేయడం గ్రామాభివృద్ధి కమిటీల లక్ష్యం .కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో గ్రామ అభివృద్ధి కమిటీలు చట్టానికి చుట్టంగా వ్యవహరిస్తూ వారే తీర్పులను ఇస్తూ వ్యవరిస్తున్నారనేది బాధాకరమైన విషయం. చిన్న తప్పు చేస్తే పోలీస్ శాఖ అరెస్టు చేసి జైలుకు తరలిస్తున్న తరుణంలో వీరి నిర్ణయాలకు అడ్డుకట్ట వేసేది ఎవరనేది ఇప్పటికి కూడా తెలియని పరిస్థితి .




## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ఎల్లారెడ్డి, బాన్స్ వాడ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహణ

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

2లో



## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

- ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

- నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

సూర్య నిజాంసాగర్

2లో

# ఆయిల్ ఫామ్ సాగు పై రైతులకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

ఆయిల్ ఫాం సాగు పై రైతులకు అవగాహన కల్పించాలి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ హిందూస్తాన్ యూనిలివర్ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు ను బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ APC ఆదేశాల మేరకు ప్రతి వ్యవసాయ ప్రాథమిక సంఘానికి 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం ఇవ్వడం జరిగిందని, ఆయిల్ పామ్ పంట సాగు, నాటడం, చీడపీడల నివారణ చర్యలు , మార్కెటింగ్ గురించి ప్రతీ ఒక్క అంశంపై అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయ వనరుగా




## రక్తదాన శిబిరం నిర్వహించిన పోలీస్ కమిషనర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

2లో



# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి ఏఐఎస్ఎఫ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




బకాయి ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను ఎనిమిది వేల కోట్ల వరకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కామారెడ్డి జిల్లా లో.. బకాయి ఉన్న ఫీజు రీమెంట్ స్కాలర్ షిప్పులను 8 వేల కోట్ల పైపడు ఫీజు రిమెంటును గత టిఆర్ఎస్ ప్రభుత్వము ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా ఫీజు రీమెంట్ . విడుదల లేక పేద మధ్యతరగతి విద్యార్థులకు అందక కళాశాలలో యజమానాలతో అనేక ఇబ్బందులకు గురవు తున్నారు గత ప్రభుత్వము టిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వక అదేవిధంగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్ప విడుదల చేయక కాలేజీ యజమాన్యా లు అప్పులల్లో ఉన్నామంటూ మధ్యతరగతి పేద విద్యార్థులను కళాశాల ఫీజులు చెల్లించాలని కళాశాల కామారెడ్డి జిల్లా యజమాన్యాలు చెప్పడం జరుగుతుంది వారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గత అనేక సందర్భాల్లో కళాశాల యజమాన్యాలతో సమావేశాలు నిర్వహించి ఫీజు రీమెంటు చెల్లిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు కళాశాలలకు స్కాలర్షిప్ల ఫీజు రీమెంటు ఇవ్వకపోవడం పేద మధ్యతరగతి విద్యార్థులను తరగతి విద్యార్థుల విద్యకు దూరం చేయడం ప్రభుత్వ పనిలేదని వారన్నారు ఇప్పటికైనా బకాయి ఉన్న ఫీజు రీయిమెంట్ను విడుదల చేయాలని అలాగే ఎమ్మెల్యేలకు ఉన్న వేతనాన్ని ఒక నెల కుదించుకొని విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐఎస్ఎఫ్ గా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమైక్య. ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ సనత్ రాజు ఎల్ సంపత్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ అభివృద్ధికి దాతలు సహకారం అందించాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న హరిహర పుత్ర అయ్యప్ప ఆలయ అభివృద్ధికి దాతలు సహకారం అందించాలని, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం స్థానిక అయ్యప్ప ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయ్యప్ప ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తరపున సహకారం అందించే విధంగా కృషి చేస్తామని, ఆలయాన్ని అభివృద్ధి చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు బోండ్ల శేఖర్, జంగం బాల ప్రకాష్, గుడిసె రాములు, చిలుక ఎల్లయ్య, అయ్యప్ప మాలదారులు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు

## పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**సూర్య వేల్పూర్**



ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించిన వేల్పూర్ వాసి అయిన బండారి అశోక్ కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్ సేవా సంస్థ వారు 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం వారి ఇంటికి వెళ్లి కుటుంబ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందించిన హెల్పింగ్ హ్యాండ్ సేవా సంస్థకు అశోక్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక తరలింపుపై కలెక్టర్ సీరియస్

**- జెసిబి 6 టాక్టర్స్ సీజ్**

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలో పచ్చలన డుకూడా గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడానికి వెళ్లిన ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా వేల్పూర్ మండల కేంద్రానికి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో వేల్పూరు పెద్దవాగు గ్రామ శివారు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు పై ఆరా తిశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని తెలియడంతో వెనువెంటనే స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ కు ఆదేశాలు జారీచేసి ఒక జెసిబిని 6 ట్రాక్టర్లను సీజ్ చేయించి పోలీస్ స్టేషన్ తరలించారు.

## పలు వివాహ శుభకార్యాల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య ఇందూర్**



మోపాల్ మండలంలోని బోర్గాం(పి) లోగల భూమా రెడ్డి కన్వేన్షన్ లో నల్లా రవీంద్రర్ కూతురు వివాహా నికి హాజరై, నూతన దంపతును ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ధర్పల్లి మండలంలోని సీతయి పేట గ్రామంలో కుందల శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించి, నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన దాంపత్యం సుఖ సంతోషాలతో కొనసాగాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాజు, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్, సీనియర్ నాయకులు ఎర్రన్న, చెలిమెల నర్సయ్య, భగవాన్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య మాక్లూర్**

మండలంలోని మెట్ పల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహసీల్దార్ ఆకుల శేఖర్ తెలిపారు. వల్లాభపూర్ గ్రామ పెద్ద వాగు నుండి ఇందిరమ్మ ఇండ్లకు పర్మిషన్ ఇవ్వగా రెండు ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండటంతో అట్టి ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తహసీల్దార్ ఆకుల శేఖర్ తెలిపారు.

## జిల్లా సీనియర్ సాఫ్ట్ బాల్ క్రీడాకారుల ప్రబబుల్స్ జట్టు ఎంపిక

**సూర్య ఇందూర్**



సాంఘిక సంక్షేమ బాలుర కళాశాల ఆర్మూర్ క్రీడా మైదానంలో జరిగిన సీనియర్ పురుషుల జిల్లా ప్రబబుల్స్ జట్టుకు 25 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది నవంబర్ 5 నుండి శిక్షణ శిబిరం నిర్వహించి తుది జట్టును ఎంపిక చేసి నవంబర్ రెండో వారంలో జరిగే రాష్ట్ర సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకుపంపుతామని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు బి ప్రభాకర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగామోహన్ తెలిపారు. ఈ యొక్క ఎంపిక కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సాయన్న, వైస్ ప్రిన్సిపల్ చక్రపాణి, జిల్లా సాఫ్ట్ బాల్ కోచ్ నరేష్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు జ్ఞానేశ్వర్ మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కొరకు సహకారం

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం పిప్రి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు దుబాయ్ లొద్ది రామన్న ఆలయ కమిటీ సభ్యులు ముందుకు వచ్చారు. కమిటీ సూచన మేరకు ముందుగా సభ్యులు కొందరు పాఠశాల ను సందర్శించి అవసరాలను గుర్తించారు. స్టూడెంట్స్ అత్యవసరం అయిన తాగునీటి సౌకర్యం కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు, వాటర్ ట్యాంక్ తో పాటు పైప్ లైన్ నిర్మాణం చేయించారు. పాఠశాల లో కంప్యూటర్ ల కొరకు ఉన్న వాటిలో చెడి పోయిన బ్యాటరీ ల స్థానంలో కొత్త వాటిని మార్పించారు. తరగతి గదుల కు ఉన్న కిటికీ రెక్కలు మార్పించారు. పాఠశాల అభివృద్ధి కొరకు దాదాపు ఇప్పటికే సుమారు 180000 కమిటీ ఆధ్వర్యంలో ఖర్చు చేశారు. భవిష్యత్తులో పిల్లల కొరకు డెస్క్ బెంచ్ లను కొనుగోలు చేసి స్టూడెంట్స్ కు అందుబాటులో కి తెస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం వాటర్ ప్లాంట్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమం లో ఉన్నత, ప్రైమరీ హెడ్ మాస్టర్లు కరుణాకర్, దిలీప్ వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న దుబాయ్ రామన్న కమిటీ సభ్యులకు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## పశువులకు సోకే వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దు

**సూర్య- బిక్కనూర్**



పశువులలో సోకే వ్యాధుల పట్ల పాడి రైతులు నిర్లక్ష్యం చేయవద్దని, మండల పశువైద్యాధికారి దేవేందర్ చెప్పారు. బుధవారం మండల కేంద్ర శివారులో పశువుల కొట్టాల వద్ద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల పదవ తేదీ వరకు అన్ని గ్రామాలలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగు తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా 252 పశువులకు గాలికుంటు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఆనంద్ కుమార్, మోహిన్, భరత్ కుమార్, మహేష్ గౌడ్, సురేష్ పాడి రైతులు ఉన్నారు

## తడిసిన ధాన్యం రైతులకు టాఫర్స్ అధించిన సొసైటి కార్య దర్శి విశ్వనాథం సిబ్బంది

**సూర్య ఎల్లారెడ్డి**



బుధవారం వచ్చిన పలు పత్రికల్లో వచ్చిన వార్త కు స్పందించి ఎల్లారెడ్డి సొసైటీ కార్యదర్శి విశ్వనాథం పి.పి.సి బిక్నూర్ , తోపాటు మీసన్‌పల్లి గ్రామా ల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు సెంటర్స్ వద్ద వర్షం కురవడం తో బుధవారం ఉదయం వెంటనే సొసైటీ సిబ్బందితో వెళ్లి రైతులకు తాడిపత్రిలు, ,ఇప్పించి ఆరబెట్టిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లుకు తరలించే విధంగా లారీలను ఏర్పాటు చేస్తామని కార్యదర్శి విశ్వనాథం తెలిపారు, కొనుగోలు కేంద్రాల వద్ద సహకార సంఘం సిబ్బంది నీ ఏర్పాటుచేసి రైతులతో మాట్లాడి వారికి ధైర్యం కల్పించారు, కార్యదర్శి విశ్వనాథం వెంట సొసైటీ సిబ్బంది సత్యం, మల్లేష్ తోపాటు తదితరులు ఉన్నారు

## రక్తదాన శిబిరంతో పోలీసుల సేవా స్ఫూర్తి

**సూర్య బాన్సువాడ.**




పోలీస్ ఫ్లాగ్ డే పురస్కరించుకుని బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సాంకేతిక సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బాన్సువాడ డివిజన్ డిఎస్పీ బి. విఠల్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రక్తదాతలు ప్రాణదాతలుగా నిలుస్తారనీ, మానవత్వానికి మించిన సేవలేదన్నారు. పోలీస్ శాఖ ఆధ్వ కేవలం చట్ట సవరణలు, శాంతి భద్రతల పరిరక్షణలో మాత్రమేకాకుండ మానవసేవలోనూ ముందుంటుందనీ పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రక్తదానం ద్వారా సమాజానికి మళ్లీ జీవితాన్ని అందించడం పోలీసుల మానవతా ధర్మానికి నిదర్శనం అన్నారు. అమర వీరు లు తమ ప్రాణాలను దేశ రక్షణకై అర్పించినందున, వారి స్ఫూర్తి ప్రతీ పోలీస్ సిబ్బందిలో సజీవంగా నిలవాలని, వారు చూపిన ధైర్యం, త్యాగం నూతన తరాలకు ప్రేరణ కావాలని ఆకాంక్షించారు. బాన్సువాడ పట్టణ సిఐ తుల శ్రీధర్ మాట్లాడుతూ అమరవీరుల సేవలను స్మరించుకోవడం అనేది కేవలం ఒక ఆచార కార్యక్రమం కాదు,అది ఒక బాధ్యత. పోలీస్ కుటుం బాలు ఎదుర్కొనే కష్టాలు, బాధలు మనందరినీ మాన వత్వ పట్ల మరింత దగ్గర చేస్తాయని అన్నారు. రూరల్ సీఐ తిరుపయ్య మాట్లాడుతూ"ప్రతి రక్తదానం వెనుక ఒక ప్రాణం కాపాడబడు తుంది. పోలీసులు సమాజాని కి భద్రత కల్పించడమే కాకుండా, ప్రాణాలను రక్షించే సేవలో భాగం కావడం గర్వకారణంమన్నారు. రక్తదాన కార్యక్రమంలో ఎస్.ఐలు, ఎఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, కానిస్టేబుళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇబ్రహీంపేట్ మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై పోలీస్ శాఖ సేవా భావాన్ని ప్రశంసించారు.

## ఇద్దరు నిందితుల రిమాండ్

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం తానాకుర్దు గ్రామములో కల్లు లో కలపడానికి అల్ప్రజోలం తీసుకవస్తున్న ఇద్దరిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. పాల్దా గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్ (44),నిజామాబాదుకు చెందిన సాగర్ గౌడ్ (62) వద్ద ఉన్న నిషేధిత మత్తు పదార్థమైన అల్ప్రజోలం 580 గ్రాములు జప్తు చేసి నిందుతులను కోర్టులో హాజరుపరిచారు వీరి పై ఎన్డీపీఎస్ యాక్టులో కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో పేర్కొన్నారు.

# మహిళపై అత్యాచారం చేసిన "మహ్మద్ అబ్దుల్ లతీఫ్ "కు పదేళ్ల కఠిన కారాగార శిక్ష

- హిందూ మహిళను ప్రేమిస్తు, హిందువుగా మారుతానని నమ్మించి మోసం చేసిన ముస్లిం యువకుడు.
- భారత శిక్షస్మృతి సెక్షన్ 417 ప్రకారం ఒక సంవత్సరం జైలుశిక్ష.
- భారత శిక్షస్మృతి సెక్షన్ 376(2)(n) ప్రకారం పదేళ్ల కఠిన జైలుశిక్ష.
- బాధిత యువతికి ఐదు లక్షల పరిహారానికై న్యాయసేవ సంస్థకు సిపార్సు.

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఒక హిందూ మహిళను ప్రేమిస్తున్నానని నమ్మించి, హిందువుగా మారతానని నమ్మించి అత్యాచారం చేసిన మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ కు పది సంవత్సరాల కఠిన జైలుశిక్ష,మోసం చేసినందున మరో సంవత్సరం సాదారణ జైలుశిక్ష విదిస్తూ మహిళలపై అత్యాచారాల విచారణ న్యాయస్థానం నిజామాబాద్ స్పెషల్ జడ్జి హరీష బుధవారం తీర్పు చెప్పారు.కోర్టు వెలవరించిన నలభై మూడు పేజీల తీర్పులోని వివరాలు. నిజామాబాద్ నగర పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం కోర్టుకు సమర్పించిన అభియోగ పత్రం అదారంగా నేర న్యాయ విచారణలో భాగంగా మొత్తం పదమూడు మంది సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసుకుని, పన్నెండు ధ్రువీకరించుకున్న పత్రాలు, రెండు వస్తుగత సాక్ష్యాలు మార్క్ చేసిన అనంతరం ప్రాసిక్యూషన్, ముద్దాయి తరపున న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం, అన్నింటిని అధ్యయనం చేసిన పిదప నేరారోపితుడు అయిన మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ పై మహిళను మోసం చేసి, పదే పదే ఆమెపై అత్యాచారం చేసిన నేరారోపణలు రుజువు అయినట్లు నిర్ధారించింది. ఒక హిందూ మహిళను ప్రేమిస్తున్నానని నమ్మించి హిందువుగా మారి పెళ్లి చేసుకుంటా నని ఆమెను లొంగదీసుకుని ఆమె ఇంటిలో, అతని ఇంటికి తీసుకువెళ్లి పలుమార్లు అత్యాచారం చేశాడు.మాయమాటలు చెప్పి మోసం చేశాడు.భారత శిక్షస్మృతి సెక్షన్ 417(మోసం చేయడం ) ప్రకారం ఒక సంవత్సరం సాదారణ జైలుశిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని యెడల అదనంగా మూడు నెలల జైలుశిక్ష, సెక్షన్ 376(2)(n) పదే పదే అత్యాచారం చేసిన నేరానికిగాను పది సంవత్సరాల కఠిన జైలుశిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని యెడల అదనంగా ఆరు నెలల సాదారణ జైలుశిక్ష అనుభవించాలని అదనపు సెషన్స్ హరీష తమ తీర్పులో పేర్కొన్నారు.పోలీసుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంటు వసంత్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

**-ఐదు లక్షల పరిహారానికి సిపార్సు...**

బాధిత మహిళకు ఐదు లక్షల రూపాయల పరిహారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చెల్లించాలని జడ్జి హరీష తమ తీర్పులో సిపార్సు చేశారు.

## ప్రజల విన్నపానికి వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్

**సూర్య ఎల్లారెడ్డి,**



ఎల్లారెడ్డి పట్టణం నాలుగో వార్డ్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహేష్ కు గ్రామస్తులు బుధవారం వినతిపత్రం అందించారు. ప్రస్తుతం ప్రధాన సమస్య ఊర పందుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రస్తావిస్తూ, ఊర పందులు విచ్చలవిడిగా రాత్రి, పగలు అని తేడా లేకుండా సంచరిస్తూ ఊరు చుట్టుపక్కల ఉన్న చేతికొచ్చిన వరి పంటను ధ్వంసం చేస్తున్నాయని, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వినతిని స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ మహేష్ సానుకూలంగా స్పందిస్తూ ఈ సమస్య ఇదివరకే మా దృష్టిలో ఉంది, సమస్యను అత్యంత ప్రాధాన్యతతో పరిగణిస్తున్నాం. రెండు, మూడు రోజుల్లో ఊరిపందుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం అని హామీ ఇచ్చారు. మిగతా సమస్యలు ఒకదాని తర్వాత ఒకటి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తుల విన్నపంపై తక్షణమే తమ సమస్యలపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ గారి చొరవను దేవునిపల్లి ప్రజలు ప్రశంసించారు. త్వరలో తమ సమస్యలు ఒకదాని తర్వాత ఒకటి పరిష్కారం అవుతాయనే భరోసా కల్పించిన మున్సిపల్ కమిషనర్ మహేష్ కు దేవునిపల్లి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్వీస్ నుండి వెంటనే టీచర్ బాలాజీని డిస్మిస్ చేయాలి

**- సహకరించిన ఉద్యోగస్తులను సస్పెండ్ చేయాలి**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాకు చెందినటువంటి టీచర్ బాలాజీని తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎంక్వయిరీ చేసి సర్వీస్ నుండి డిస్మిస్ చేయాలి తనకు సహకరించినటువంటి ఉద్యోగస్తులను సస్పెండ్ చేయాలని జిల్లా విద్యార్థి సంఘాలు కోరడం జరిగింది.వివరాల్లోకి వెళ్తే కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామంలో ఆరేపల్లి ప్రైమరీ పాఠశాల ఎస్ జి టి టీచర్ ఏ బాలాజీ.... టీచర్ బాలాజీ ఫోర్జరీ సంతకాలు చేసి డిసెంబర్లో సస్పెండ్ కావడంతో, కొంతకాలం తర్వాత తిరిగి విధుల్లోకి చేరి , మళ్లీ ఫోర్జరీ సంతకాలతో మళ్ళీ సస్పెండ్ కావడం జరిగింది, ఇలా రెండుసార్లు జరిగిన అధికారులు సస్పెండ్తో సరిపెట్టుకుంటే దీనికి సహకరించినటువంటి తోటి ఉద్యోగస్తులను టీచర్ బాలాజీని సస్పెండ్ కాదు సర్వీస్ నుండి డిస్మిస్ చేయాలని విద్యార్థి సంఘం నాయకులు కోరడం జరిగింది. జిల్లా విద్యాశాఖ అధికారికి బుధవారం రోజున కంప్లైంట్ ఇవ్వడంలో జిల్లా విద్యార్థి సంఘం నాయకులు జీవీఎం ,సందీప్ ,అరుణ్ పాల్గొన్నారు.

## తపాలా కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ మండలం బూరుగుపల్లి గ్రామంలో నూతన పోస్ట్ ఆఫీసును బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్ రావ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పొందడానికి వృద్ధులు వికలాంగులు పది కిలోమీటర్లు వెళ్లి తీసుకునేవారని చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానిక నాయకులు తెలపడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి బూరుగుపల్లి లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు పోస్ట్ ఆఫీసును కేవలం పెన్షన్ల కోసం మాత్రమే కాకుండా తపాలా ద్వారా అందే అన్ని రకాల సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి నిజామాబాద్ పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసేస్ జనార్ధన్ రెడ్డి, బోధన్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ప్రకాష్, తహసిల్దార్ అనిల్ కుమార్ ఎంపీడీవో అభినవ్ చందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు శ్రీహరి, రామ రావ్, నారాయణ రావ్, మారుతి చిప్ప మోహన్ శ్యామప్ప, అహ్మద్, ఫిరోజ్, మెయిల్ ఓవర్సీ రూపేష్ , సూర్యకాంత్ , పిట్లం సబ్ పోస్ట్ మాస్టర్ లింగొండ , బూరుగుపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ , ఇతర బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



మద్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్లో సోయా కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బుధవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోయా పండించిన రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోయకు క్వింటానుకు ప్రభుత్వ మద్దతు ధర 5,328 రూపాయలు ప్రకటించిందన్నారు. రైతులందరూ సోయా ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని., దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సొసైటీ చైర్మన్ శ్రీను పటేల్,హన్మండ్లు, రాం పటేల్ లతోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 284 ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరు

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం కామారెడ్డి జిల్లాకి కొత్తగా 254 ఐఓసీఎల్ బిపిసిఎల్ హెచ్పిసిఎల్ క్రింద ఉచితంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన గ్యాస్ కనెక్షన్ లేని వారికి అవకాశాన్ని వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన తన ఛాంబర్ లో జిల్లా ఉజ్వల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకి క్రొత్తగా 284 ( IOCL-169/BPCL-33/HPCL-82) ఉజ్వల కనెక్షన్లు మంజురి అయ్యా యని తెలిపారు. అర్హత గల లబ్ధిధారులు జిల్లా లో ఉన్న ఎల్పిజి డిస్ట్రిబ్యూ టర్ వారి కార్యలయం లో దరఖాస్తులు సమర్పించు కోవలసింధిగా సూచించారు. దరఖాస్తులు సమర్పించుటకు తుది గడువు లేదని తెలిపారు . అర్హతగా రేషన్ కార్డ్ వుండి, గ్యాస్ కనెక్షన్ లేని బిపిఎల్ కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తించుతుందని , ఈ కనెక్షన్ పొంధీన వారికి గ్యాస్ సిలిండర్, మొదటి రీఫిల్ , గ్యాస్ స్టవ్, సురక్ష పైపు, రేగులటర్, ఇన్సులేషన్ పూర్తిగా ఉచితంగా అంధించబడతాయని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్ ,డిసిఎస్ఓ వెంకటేశ్వర్ రావు శ్రీకాంత్ , డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ , సేల్స్ ఆఫీసర్, బిపిసిఎల్ అధికారులు పాల్గొన్నారు..

## రక్తదానం చేయండి ప్రాణాలను రక్షించండి....! రక్తదానం ప్రాణదానంతో సమానం

**ఎల్లారెడ్డి సిఐ దొరవారి రాజారెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎల్లారెడ్డి,సిఐ దొరగారి రాజారెడ్డి, ఎస్సై బొజ్జ మహేష్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారో త్సవాల భాగంగా,బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో,ఎల్లారెడ్డి సర్కిల్ పోలీస్‌స్టేషన్, ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన, శిబిరంలో, 55 మంది యువకులు,రక్తదానం చేశారు.అనంతరం సిఐ దొరగారి రాజారెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో రక్తం అందక చాలా మంది మృత్యువాత పడుతున్నారన్నారు. యువత సన్మార్గంలో పయనించి శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడా లని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోలీసులకు సహకరించాలన్నారు.ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు ఉండవని, పోలీసులు ప్రజల కోసమే 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారన్నారు. అనంతరం మృతి చెందిన పోలీస్ అమర వీరులకు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ కుమార్ నాగిరెడ్డి పేట ఎస్సై భార్గవ్ గౌడ్,లింగం పేట ఎస్సై,దీపక్,,గాంధారి ఎస్సై ఆంజనేయులు,పోలీస్ స్టేషన్ ల సిబ్బంది అనిల్ గౌడ్,బాలకృష్ణ,సాయికిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్

**సూర్య వేల్పూర్**



పచ్చలనడుకూడ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నందున అట్టి కొనుగోలు కేంద్రాలను ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా సందర్శించడం జరిగింది. అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేస్తూ రైతులకు సరైన రీతిలో అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న వేళ రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈయన వెంట వేల్పూర్ తహసిల్దార్ శ్రీకాంత్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్

**సూర్య ఎల్లారెడ్డి**



మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్ నిలిచారు. ఎల్లారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి గేటు సమీపంలో బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహన దారుడు ప్రమాదవశాత్తు కిందపడి, తలకు తీవ్ర గాయాలు కావడంతో రక్తస్రావంతో నిస్సహాయంగా పడి ఉన్న వ్యక్తిని గమనించిన ఎస్సై భార్గవ్ గౌడ్, క్షణం కూడా ఆలస్యం చేయకుండా తాను ప్రయాణిస్తున్న పోలీస్ వాహనాన్ని ఆపి, స్థానికుల సహకారంతో బాధితుడిని స్వయంగా తానే వాహనంలో ఎక్కించుకుని హుటాహుటిన ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే చికిత్స అందించడంతో బాధితుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అదే రోజు ఉదయం పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో... జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు కళ్యాణ మండపంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎస్సై భార్గవ్ గౌడ్ పాల్గొని... స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం తిరిగి నాగిరెడ్డిపేట మండలానికి వెళ్తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుందన్నారు. ఎస్సై భార్గవ్ గౌడ్ చూపిన మానవతా ధోరణి, సేవా స్ఫూర్తి ప్రజల ప్రశంసలు పొందుతోంది. రక్తదానం ద్వారా ఆయన, మరొకరి ప్రాణం కాపాడి నిజమైన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ప్రజలు ఆయన చేసిన ఈ మానవతా చర్యను అభినందిస్తూ "ఇలాంటి అధికారులు పోలీస్ విభాగానికి గర్వకారణం" అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ద్విచక్ర వాహనదారులు జాగ్రత్త! హెల్మెట్ మీ ప్రాణ రక్షకుడు: ఈ సందర్భంగా ఎస్ఐ భార్గవ్ గౌడ్ ప్రజలకు సందేశమిచ్చారు. హెల్మెట్ లేకపోవడం వల్లే ఆ వ్యక్తి తలకి తీవ్ర గాయం, రక్తస్రావం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ప్రాణ రక్షణలో అది ప్రథమ కవచమని ప్రజలకు ఆయన సూచించారు.

# ఘనంగా ధ్వజారోహణం

**సూర్య, భీమ్‌గల్**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్ట పై శ్రీలక్ష్మీ నృసింహుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా లింబాద్రిగుట్టపై బుధవారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మండపంలో గరుఢ పఠంపై స్వామివారి ఉత్సవ మూర్తుల ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీహరికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాపూజ, హోమాన్ని క్రియారూపంచే నిర్వహించారు. పట్టు వస్త్రంపై హోమపూజ నిర్వహించి సప్తదశ కలశ స్థాపన, శోడసోపచారముల పద్ధతిచే కలశంలోని జలంతో అభిషేకాలు నిర్వహించి ప్రాణప్రతిష్ఠ గావించారు. చతుర్వి దమైన అన్నాన్ని నైవేద్యంగా గరుడ్మంతుడికి ముద్దలుగా చేసి ధ్వజారోహణం అనంతరం వీటిని అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతుల మధ్య స్వామి వారికి శాస్త్రపద్ధతి ద్వారా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొని ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా లింబాద్రిగుట్ట గోవింద నామస్మరణతో మారు మోగింది . భక్తులు జయజయ ధ్వానాలు చేశారు. గురువారం కుష్మండనవమి, స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త నంబి పార్థసారథి తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ పనులు ప్రారంభం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఎల్లాపూర్ తండా, నడిమి తండా, కొండాపూర్, అరగొండ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల కోసం మార్కింగ్ కార్యక్రమాన్ని ఎంపీడీవో బాలకృష్ణ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న గృహావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## రైల్వే గేట్ మూసివేత..

**సూర్య- నవీపేట్**

మరమ్మత్తుల కారణంగా ఫకీరాబాద్ రైల్వే స్టేషన్ వద్ద గల లెవెల్ క్రాసింగ్ 185 నంబర్ గల గేటులో గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకు అత్యవసర మరమ్మత్తులు బీటీ రోడ్, ట్రాక్ డబ్లింగ్ పనులు నిర్వహించనున్నారు. కావున గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఫకీరాబాద్, సాటాపూర్ గ్రామాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే సెక్షన్ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**జిల్లా సహకార అధికారి**

**సూర్య- బిక్కనూర్**



ప్రభుత్వ వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో కొనుగోలను వేగవంతం చేయాలని, జిల్లా సహకార అధికారి రామ్మోహన్ సొసైటీ సిబ్బందికి సూచించారు. బుధవారం బిక్కనూర్ మండలంలోని పెద్దమల్లారెడ్డి వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సొసైటీ సీఈఓ మోహన్ గౌడును ఆదేశించారు. ధాన్యం సేకరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ సురేష్, సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలా గౌడ్, రాజా గౌడ్,సొసైటీ సిబ్బంది రైతులున్నారు

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్

**సూర్య వేల్పూర్**

పచ్చలనడుకూడ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నందున అట్టి కొనుగోలు కేంద్రాలను ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా సందర్శించడం జరిగింది. అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేస్తూ రైతులకు సరైన రీతిలో అవగాహన కల్పిస్తూ కొనుగోలు చేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న వేళ రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈయన వెంట వేల్పూర్ తహసిల్దార్ శ్రీకాంత్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## వాసవి మాతకు ఓడి బియ్యం సమర్పణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని వాసవి మాత ఆలయంలో బుధవారం పట్టణ ఆర్య వైశ్య మహిళా సభ్యులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ ఆవరణలో సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. అనంతరం కార్తీక దీపాలను వెలిగించి,కార్తీక మాస సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సమైక్య సభ్యులు అక్షరాస్యత శాతాన్ని పెంచాలి

**సూర్య- బిక్కనూర్**



మహిళా సమైక్య సభ్యులు అక్షరాస్యత శాతాన్ని పెంచాలని, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో వయోజన విద్యలో భాగంగా మండలంలోని 55 గ్రామ సంఘాల మహిళలకు అక్షరాస్యత శాతాన్ని పెంచేందుకు తీసుకోవలసిన చర్యలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 100% అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి, ఐకెపి ఏపిఎం సాయిలు,ఏపీఓ వెంకటేశ్వర్లు, సీఆర్పీలు సంగీత, దుర్గ మహిళా సమైక్య మండల అధ్యక్షురాలు రాజమణి, వివోఏలు మండలంలోని అన్ని గ్రామాల మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యుడిని కలిసిన మాజీ ఎంపీపీ

**సూర్య- బిక్కనూర్**



పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్ ను మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ బుధవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ నిధులను కేటాయించాలని కోరారు. అలాగే తన కుమారుని వివాహానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షుడు బైండ్ల దశరథం, మండలంలోని కాచాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బైండ్ల భూపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**

మద్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డ్‌లో సోయా కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బుధవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోయా పండించిన రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోయకు క్వింటానుకు ప్రభుత్వ మద్దతు ధర 5,328 రూపాయలు ప్రకటించిందన్నారు. రైతులందరూ సోయా ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని., దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని ఆయన రైతులకు సూచించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సొసైటీ చైర్మన్ శ్రీను పటేల్,హన్మండ్లు, రాం పటేల్ లతోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.